కథానిక:

ఆద్యంతం

శ్రీ కందుకూరి లింగరాజు

సాయంత్రం ఆఫీసునుండి ఇంటికి రాగానే రాజా అనుకున్నాడు: "లక్ష్మి ఎదురుగా వచ్చి, కోటూ కండువా అన్నీ విప్పిస్తుందని, రోజులా, ఓసారి నగ్గరసా అని, కళ్ళల్లోకి చూస్తూనే వాటిని స్టాండుకు తగిలిస్తుందని".

ఇది రోజలా జరిగే సంగతే! అయినా అవ్వాళ ప్రత్యేకంగా తనకి ఆ తలంపు ఎందుకు జ్ఞాపకం వచ్చిందో? కారణం ఏమిటో అంతస్సును అడు గుదా మనుకొన్నాడు. కాని అంత అడగ నవసరం లేకుండానే, కొద్దిరోజులనుంచి చూచాయగా కన్పించే మార్పువల్లే అనిమాత్రం, వేలిమీద గోరులాగే అను కున్నాడు, క్రితం నాల్గురోజుల్లోనూ కూడా ఆ సంగతి జరక్కపోవడం తోటికూడాను.

లక్ష్మి కొద్దిరోజులనుండీ ఎందు కల్లా వుందో, కక్కిన రోజుల్లో క్రమేణా ఎందుకు మారుతుందో కారణం? "తల్లిదండ్రులమీద దృష్టి మళ్ళింది" అను కుని తను సద్దుకున్నాడు. ఆ సద్దుకోవడం రోజూ ఎక్కువగా జరిగే విషయాల్కి సమన్వయం చేసు కునేగడిపేడు.

గుమ్మంమెట్లు ఎక్కి లోపల్కి వెళ్ళేడు....సావి డంతా ఎక్కడైనా ఎదురుపడుతుందేమో అని అను కుంటూ....కాస్త బూట్సుకాళ్ళ చప్పుడు చేస్తూనే నడిచేడు....పడగ్గదివరకూ....

కాని లక్ష్మి ఎదురుగా రాలేదు. "దొడ్లో సాయం కాలపు పనులు చేసుకుంటూ వుండింది కాబోలు...." అంతస్సు సమాధానం చెప్పింది....వెధవ అంతస్సు!

లక్ష్మి కాపురాన్కి వచ్చినప్పటినుండి, లక్ష్మి చేసిన పొరపాటు లన్నిటికీ అంతస్సు ఏదో సద్ది చెప్పి అనునయం చేస్తూనేవుంది. ఎందుకు తను అల్లా ఆఖర్కి. తన వళ్ల మండే పనులు చేసినప్పటికీ ఏమీ అనకుండా, కోప్పడకుండా సద్దుకుంటూనే వుండేట్టు చేస్తుందో కారణం నిరుగ్గా చెప్పకుండానే వుండిపోయేడు.

చాలాసార్లు ఆలోచించేడు. త నెందుకు ఇల్లా లోబడిపోతున్నాడో అని. లక్ష్మిని చూస్తేనే చాలు, ఆ మధ్యపాపిడిలో మెరిసే కేనెరంగు గుడ్లు, ఎర్రగా, లావుత గు మాత్రంగా ఉన్న శరీరం....ఇవన్నీ చూస్తుంటే, మంత్రబద్ధుడైపోయేవాడు... మొదటి రోజుల్లో లక్ష్మిని చూస్తుంటే అన్నమే అక్కర లేకుండా, ఏ గాలో పీల్చి బ్రతకగల డన్నంత ఆవేశం కల్గేది. అల్లా చాలా రోజులు గడిపేడుకూడాను.... అప్పుడు బ్రతకడం, రోజులు గడపటం ఎల్లా వున్నా ....ఇప్పటికీఅల్లా అనుకున్న రోజులు లేకపోలేదు '...తాత్కాలికంగా....

కాపురాన్కి వచ్చిన మొదట్లో, ఆ స్కూల్ ఫైనల్ తెలివితేటల్తో, తన్ని సంతోషపెట్టడాన్కి పడే తాపత్రయాలవల్ల నిజంగా శరీరంలో వున్న కణాలన్నీ కృతజ్ఞత, స్నేహం, ప్రేమ, అన్నిటికన్న తను చెప్పలేని గుండెల్లో కుర్చీలువేసుకు కూర్చునై. అవే క్షణక్షణానికి లక్ష్మికి ఎదురుచెప్పకుండా చేస్తూనే వున్నాయ్....

కొన్ని సమయాల్లో "తను ఇల్లా ప్రతీదాంట్లోనూ లక్ష్మికి లోబడిపోతూంటే....యింటిప్రక్కవాళ్లు.... ఆఖర్కి వూళ్ళోవాళ్ళు....కూడా 'ఆయన, పెళ్లాం చేతిలో కీలుబొమ్మ' అంటారేమో!" అని ఆలోచన వచ్చినప్పుడల్లా కొంత బెరుగ్గా వుండా లనుకొనేవాడు. కాని తన స్కూలుజీవితంలో, సంఘం, ప్రజలకోసం, బ్రతకటంలేదని చెప్పిన, బల్లగుద్ది తన వాగ్ధాటి ప్రద ర్శించిన సమయాలన్నీ, నిప్పు గ్రహాగా చూచేవి....

ఎన్నిసార్లు వాటికోసం తనలో తను పోరాడు కున్నా....తను ఎంత దూరంగా వుందా మనుకున్నా లోబడిపోతూనేవున్నాడు. ఆ రోజునమాత్రం ఏదో కరుగ్గా వుండడంతోటి....కాస్త ఇంట్లో రసాభాస అవడం, నల్గురూ చెవు కెత్తుకునేట్టు....నాల్గుమాటలు జరగడంతోటి సాయంత్రం పద్దం, సన్నివేశం ఎదు రుగా నుంచుంది.

సంఘటన జరిగిపోయినతర్వాత, తనను సింహావ లోకనం చేసుకుంటే, వడ్లగింజలో బియ్యపుగింజ అన్నట్లే అయ్యింది. తనకోసం ప్రొద్దున్నే లేస్తోంది... స్నానానికి...కాఫీ కాచియివ్వడం, వంట వండడం, సాయంత్రం వచ్చేటప్పటికి టీ కాచిఇవ్వడం....ఇంకా ఎన్నో ఇల్లాంటివి చేస్తూనేవుంది....అల్లాటప్పుడు....తనదే తప్పు అనుకుని చాలా నొచ్చుకున్నాడుకూడాను....

ఇన్ని జ్ఞాపకంవచ్చినా...పడగ్గదిలోకి వెళ్ళి, కోటూ అవీ విప్పేసి సావిట్లోకి వచ్చిన రాజాకి గుండెల్లో కాస్సింత సైతాను మెదలకుండా వుండ లేకపోయింది. చెవులో "పదినిమిషాలుపైగా అవ వస్తోంది కదా....ఇంతవరకు లక్ష్మికి తీరుబడి కాలేదూ?....రావటానికి వీలు అవలేదూ?...." అంది.

దణ్డెంమీద నున్న తువ్వాలు తీసుకుని దొడ్లోకి వెళ్ళేడు. మరుగుగోడదగ్గరనుంచి లక్ష్మి మాట్లా డుతూ, తీరుబడిగా కబుర్లు చెప్పుతోంది ప్రక్కిం టావిడతో....

ఒక్కసారి ఒళ్ళంతా వుడికింది."ఎప్పుడో వుడుకూ మడుకూ రెండుమెతుకులు కొరికి, చచ్చేటట్లు హెడ్ గుమాస్తాతో దెబ్బలాడి....'డామ్‌ఫైర్డ్' అయివచ్చిన తనకి....పోనీ వచ్చేవేళకు అయినా....ఎదురుగా వచ్చి".... అప్రయత్నంగానే టర్కిష్‌టవల్ చేతుల్లో నలిగిపోయింది....దిగమింగుకుంటున్న కోపంతోనే కుళాయిదగ్గరకు వెళ్ళేడు....

అల్లంత దూరంలో లక్ష్మిచూడగానే..."వచ్చారా... ....ఏదో ఆవిడ కబుర్లు చెపుతుంటే....సబ్బుబిళ్ళ తెచ్చుకున్నారా?" అంది. 'ఆ వచ్చేరా' అని అడగడం లో, తాటికాయంత గుడ్లు వున్నయ్యే, చేతిలో వున్న సబ్బుబిళ్ళ కనిపించటంలేదూ?....అన్నకోపం. వింత అర్థాలు, పోకడలు తీసిపెట్టింది....మాట్లాడకుండానే ముఖం కడుక్కుని లోపల్కి వెళ్ళేడు రాజా. వెళ తున్నప్పుడు "పోనీ మొఖం కడుక్కోవడం అయ్యే వరకైనా నుంచుని వుండకూడదూ?" అంది అంతస్సు.

పంచె కట్టుకునేటప్పటికి టీ పట్టుకొచ్చింది లక్ష్మి. ....తువ్వాలు మడత సరిచేస్తూనే..."ఏమండీ! కోపం వచ్చిందా? మాట్లాడరేం?... ఆవిడ మల్లెపువ్వు లిచ్చిం దండి,....అంచేత కాస్సేపు కబురైనా చెప్పకపోతే బావుంటుందా?" ఆ ప్రశ్నలో వున్న లాలనికి, లాజి క్కు కొప్పులో పువ్వులు, బొట్లో వున్న తళుకుకూడా నవ్వేయి.

ఓసారి గుమాస్తా ఒకడు కప్పుకాఫీ పోయించి నందుకు, చచ్చేట్టు సాయంత్రంవరకూ వాడితో తిరి గిన సన్నివేశం సాదృశ్యంగా తలంపుకు వస్తే తాను ఏమీ అనలేకపోయేడు....

ఆరాత్రి అంటీ ముట్టని పువ్వుల సౌరభంలో సినీ మాకి తీసుకువెళ్లేంతవరకూ వచ్చింది....కాని నవ్వుల్లో జరిగిపోయింది....తెల్లారేవరకూ.

*　　　*　　　*

అవ్వాళ 'దే'బుక్కు బాలెన్సుఅవక చచ్చిచెడి తిట్టుకుంటూనే యింటికి వచ్చేటప్పటికి యిల్లు తాళం వేసివుండడంతో, ఎదురుగా ఆ క్షణంలో లక్ష్మి.... ఇంకెవ్వరైనా సరే....ఆఖర్కి కన్నతల్లయినా.... ఏం చేసివుండేవాడో అన్నంత కోపం వచ్చింది. బుర్ర కాయ బద్దలుకొట్టేద్దా మన్నంత ఆవేశం వచ్చింది కూడా....

ఆ కోపంలోనే తాళం కప్పని ఓసారి ఇటూ అటూ గుంజి రాకపోవడంతోటి, దూర్వాసుడే అయి పార్కువైపు నడిచేడు. "ఇంక రాత్రంతా రాకుండా వుండి....ఏ హోటల్లోనో భోజనంచేసి....రెండోఆట సినీమా చూచి..."తర్వాత ఇంకో ఆలోచనకూడా తట్టింది రాజాకి....

అల్లా అయితే లక్ష్మికి ఓరోజు గుణపాఠం.... ఇంక ఎప్పుడూ జన్మలో....యిల్లాంటి పని చెయ్య దనుకునే నిర్ధారణకి వచ్చేడు....

దార్లో మార్వాడీకొట్లో ఏవేవో కొనుక్కుని తిని, 'టీ' త్రాగేడు. టీ త్రాగేటప్పుడు....కడుపు నిండడంవల్ల కాబోలు....లక్ష్మి కాచినంత బాగా లేదన్న రుచి నాలిక పీల్చినట్లయితే....అర్ధరూపాయి బిల్లు చెల్లించి....తన కడుపు ఒక్కటే నింపుకున్నా నని అభిమానం తల ఎత్తింది. ..

కాని....తను సంపాదించి, ఈ చీరెలు, పౌడర్లు... సినీమాలు...భోజనం...అన్నీ ఇస్తుంటే...తనకోసం. తనజోలి ఏమైపోతుందో అన్న కాస్తంత వట్టింపేనా లేకుండా యిల్లు తాళంవేసి ...సైతాను....

రాత్రి పదింటికి సినీమా చూచి రాజా ఇంటికి వచ్చేడు. రాకూడదే అనుకున్నాడు తెల్లారిందా....

గుమ్మంమెట్లు ఎక్కుతుంటే, ఎక్కడ విన్నదో జోళ్ళచప్పుడు గబగబా వస్తూనే "ఏమండీ....బ్యాం కులో పనితెమిలింది కాదూ?....లేక ఆ వెధవహెడ్ గుమాస్తా ఏమైనా అన్నాడా?....నేను మీకంటె ముందర వస్తానో, లేదో అని ఎంత ఆందోళన పడి పోయే ననుకున్నారు?....ఆఖర్కి ఆడపిల్లలు వేసిన నాటకం పూర్తిగా చూడకుండానైనా వచ్చేనేనండి.. వాళ్ళ రామారావుగారి పెళ్ళాం సీతమ్మగారు పట్టుబట్టి తీసుకువెళ్ళిందికాని, లేకపోతే వెళ్లేదాన్నే కాను..." అంటూనే కోటు విప్పింది...చొక్కాకి బొత్తాములు ఊడతీసింది. పంచి కట్టుకోటాన్కి తెచ్చింది... తువ్వాలు ఇచ్చింది. అన్నీ అంటీముట్టనట్టుగానే జరిగి పోయేయి.

రాజా తనేమైనా మారేడేమో అనుకున్నాడు. తన కళ్ళని తాను నమ్మలేకపోతున్నాడు...నిజంగా లక్ష్మి తనమీద 'బాస్'చెయ్యడాన్కి ప్రయత్నిస్తోందా? అ ప్రశ్నకి ఏ దేవుడైనా సమాధానం చెప్పాలేమో అన్నంత దిగ్భ్రిమలో పడ్డాడు....

ఆరాత్రి ఇద్దరూ దగ్గరగా కూర్చునే భోజనం చేసేరు. అక్కర్లేదన్నా వుల్లిపాయిసాంబారు మళ్ళీ నవ్విస్తూనే తినిపించింది...కాని మార్వాడీకొట్లో తిన్న పాలపూరీ, వగైరా...అర్ధరూపాయిసామాను కెలం ఎక్కినట్లు తిరగడం మొదలుపెట్టింది రాజాకి....

చెయ్యి తుడుచుకునేటప్పుడు...'ఆడవాళ్ళకి స్నేహితులు వుంటారోయ్!'అంది అంతస్సు.... ఉలిక్కిపడ్డాడు.

*　　　*　　　*

"ఏమండీ...!" జడకి అగరునూనె రాసుకుంటూనే వచ్చింది కుర్చీదగ్గరకి లక్ష్మి...రాజా...కథవ్రాయడం మైపులో అది వినిపించనట్టే కూర్చున్నాడు....

"అబ్బా! వినిపించుకోరేం....శెలవురోజుల్లోకూడా వ్రాతేనా ఏమిటి?"

చాటకుండా తన ప్రతిభ పేపర్లలో టాంటాం అవు తోందని తెలియని లక్ష్మిప హృదయాన్కి ఎల్లా నచ్చ చెప్పగలనా...'మ్యూజెస్' అటు కవితాధారల్ని కురి పించే సమయంలోని అడ్డుపుల్లల్కి....అన్న ఆలోచ నలో పడ్డాడు....రాజా....

"విన్నారా?...అబ్బా! యిటు చూద్దురూ?..." ఎవరో ప్రాణత్యాగం చేసినట్టే! తలెత్తి చూచేడు. నవ్వింది....దగ్గరసా కుర్చీచెయ్యిమీద కూర్చుం టూనే...."మధ్యాహ్నం....మీరు పడుకున్నప్పుడు... మహిళాసంఘం కార్యదర్శి వచ్చి....ఇవ్వాళ క్లబ్బు వార్షికోత్సవం....మీరు తప్పక రావాలి....సరోజినీ నాయుడు లెక్చరు....నాటకం....అని చెప్పిందండి... వెళ్ళమన్నారా?"

కళ్ళల్లో కళ్ళు పెట్టింది ఆ మాట లంటూ...రాజా ఓసారి ఊగేడు....కలం ముడవనే ముడిచేయి...

"మాట్లాడ రేమండీ..." మళ్ళీ అడిగింది.... ఈసారి..."పో నీ వెళ్ళనీ...ఈ స్త్రీలు ఇల్లు కదుల్తారా ఏమిటి? ఎప్పుడూ వంటింట్లోనే వుంటారు....వాళ్ళకి మాత్రం స్వేచ్ఛగా వుండా లని వుండదూ?....మీటిం గులకు—వాట్లకి వెళ్లాలని వుండదూ?..."అంటోంది రాజామనస్సు....

'ఊఁ'....అనలేకుండా వుండలేకపోయేడు....

"మరి రావటం ఆలస్యం అవుతుందేమో" బుగ్గలు సొట్టలుపడుతుంటే నవ్వుతోంది...."అంతవరకూ..."

'పోనీ, సినీమాకి వెళ్ళవచ్చేం అనుకుంటే' అన్నాడు. లోపల ఇదివరకు ఓసారి వెళ్ళవద్దని అంటే బుగ్గలు ఎరుపెక్కి, ఏడ్చిన దృశ్యం జ్ఞాపకంవస్తోంది.

కాలేజీలో 'స్త్రీలు ఎప్పుడూ ఇల్లు కదలరు....అం చేత భారతనారీమణులు ఇంత వెనకబడివున్నారు...' అని ఎవరో అమ్మాయి చెప్పిన మాటలే....తన్ని సరిగ్గా అర్థం చేసుకోగలదన్న ఆశతోనే లక్ష్మిని..., స్కూలుఫైనల్ ప్యాసు అయినదాన్ని పెళ్ళి చేసుకో వడం అయ్యింది....

"ఎంత మంచివారండీ ..." అంటూనే....తను అప్పుడే కాల్చిన సిగరెట్టు పెదిమలమీద........

వాకిటివరకూ సాగనంపే వచ్చేడు....ఆక్రమించు కున్న సెంటువాసనల్లో, కలంలోని సారస్వతాన్ని కాగితాలమీద పెట్టేడు....నెమ్మదిగా కాలం గడ చింది....గడియారం ఎనిమిది కొట్టింది....

ఫలహారం తిన్నా...కడుపులో ఆకలి చీకట్లలాగే ఆక్రమించుకుంటోంది.... 'లక్ష్మి....ఆలస్యంగా వస్తుంది....అలసిపోయి వస్తుంది...అప్పుడు కుంపటి అంటించి....అన్నం....కూర...చారు....పాపం!....' ఓవిధంగా జాలి....

తనకోసం...రోజూ చేస్తూనేవుంది...ఇవ్వాళకూడా చేస్తుంది....అలసిపోయి వచ్చినా....ఓర్పుతోనే తన కోసం....

హృదయంలోని ఆరాధన, ప్రేమ....లక్ష్మి ఎంత శ్రమ, కష్టం పడుతోందో....అంతా నీకోసం.... ఆఖర్కి....నీ ఆజ్ఞ లేకుండా వెళ్ళిందా?....ఎంత త్యాగం చేస్తోందో....

ఉలిక్కిపడ్డాడు...పోనీ, ఇవ్వాళ...లక్ష్మిని ఆశ్చ ర్యంలో ముంచేద్దాం...అనుకునే కుర్చీలోంచి లేచేడు... నవ్వుతూనే అడుగువేసేడు...

వంటింట్లోకి వెళ్ళేడు...కుంపటి అంటించేడు... వంటింట్లో ఏది ఎక్కడ వుందో తెలిసిందే కాదు... అంతా అయోమయంగా వున్నట్టే వుంది!

కూరముక్కుడు దింపేటప్పుడు చెయ్యి కాలింది. 'అబ్బా!' అన్నాడు...ఆ బాధలో 'లక్ష్మి! తనచే ప్రక్కలు వేయించింది,...కాఫీ వేయించింది, నీళ్ళు తోడించింది ..పాలు తోడెట్టించింది...ఆఖర్కి వంట కూడా..'తన జీవితంలో ఎప్పుడూ పొందని న్యూనత, ...కోపం...ఆవేశం...ఈర్ష్య...లక్ష్మి మీద కల్గిం చింది....

ప్రక్కింటావిడ...కుర్రాణ్ణి తిడుతూనే... 'వెధ వాయ్...ఎప్పుడూ ఆడదానిలాగ...వంటింట్లో గుంజు కుంటా వెందుకూ?......'అన్న ముక్కలు విని పించేయి.

రాజా హృదయం...కృంగిపోయింది ఆ ముక్కల్తో....!

'వంటింట్లో గుంజుకుంటా వెందుకూ?...' అను కుంటూనే సావిట్లోకి వచ్చేడు...కుర్చీలో కూర్చు న్నాడు....కాలిన చెయ్యిని వూదుకుంటూనే....ఆలో చించడం మొదలుపెట్టేడు....

"ఇంతకీ తను లక్ష్మిచేతుల్లో కీలుబొమ్మలా.... ఆడించబడుతున్నాడా? లేదా? అని...."

నెరసిన వెంట్రుకలఔషధము

రంగు పూయవక్కరలేదు. ఆయుర్వేద చికిత్స. తెల్లని, రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుక లకు నలుపు నిచ్చును. గుణం కావిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమైయుండిన రూ 2-8-0; మధ్యరకమైయుండిన రూ 3-8-0; పూర్తిగా యుండిన రూ 5-0-0.

గమనింపు:-ఇది మెదడుకు కంటికి మంచి పోషణ నిచ్చు ఔషధము.

Bharat Kalyan Aushadhalaya.
No. 18, P. O. Katri Sarai, (Gaya)

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో., రాజమండ్రి